# భారత రాజ్యాంగ దినోత్సవం ఉత్సవాలు భాగంగా విద్యార్థులకు వ్యాసరచిన పోటీలు

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

బ్రహ్మంగారిమఠం మండల కేంద్ర పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు,వ్యాసరచి పోటీలను,వకృత్యపు క్విజ్ పోటీలకు మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యారచన పోటీలను కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు అందులో భాగంగానే జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నిర్ణయించడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు పరిరక్షణలో భారత రాజ్యాంగ దినోత్సవ ఉత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వకృత్యపువ్యాసరచిన పోటీలను నిర్ణయించడం జరిగిందని నవంబర్ 1 తేదీన మైదుకూరు నియోజకవర్గం స్థాయిలోపోటీలు జరుగుతాయని విద్యార్థులను ఎంపిక ఎంపిక చేయడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దిరాజు పల్లె పాఠశాల ఉపాధ్యాయురాలు



లక్ష్మి, ఎస్ అఖిల కేజీబిఅర్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ఉపాధ్యాయులు ఆర్ నరసింహారెడ్డి, వేణు గోపాల్ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నార...

# ఈర్లదిన్నె ముడుమాల గ్రామాలలో కౌశలం సర్వే,ఐ వి ఆర్ కాల్స్ పై అవగాహన





కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):

సి బెళగల్ మండలంలోని ఈర్లదిన్నె ముడుమాల గ్రామ పంచాయతీలలో కౌశలం సర్వే అనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి ఒక సర్వే.దిని ద్వారా అభ్యర్థుల విద్యార్హతలు,నైపుణ్యాలు, ఆసక్తులు వంటి వివరాలు సేకరించి వారికి తగిన ఉద్యోగ అవకాశాలు లేదా నైపుణ్య శిక్షణ అందించాలని ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుంది, అని వివరిస్తూ (ఐ వి ఆర్ కాల్స్) ఇంట్రాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ వచ్చే ఆటోమేటిడ్ కాల్స్ ఈ కాల్స్ లో కస్టమర్లు నేరుగా మనసుతో మాట్లాడకుండానే ఫోన్ కీప్యాడ్ నొక్కడం ద్వారా లేదా వాయిస్ కమాండ్లు ఇవ్వడం ద్వారా సమాచారాన్ని పొందవచ్చును లేదా పనులు చేయవచ్చు ఉదాహరణకు బ్యాంకింగ్ కస్టమర్స్ సర్వీస్ హెల్ప్ లైన్ దీనిని ఉపయోగిస్తాయి , అని ఐ వి ఆర్ కాల్స్ పై జాగ్రత్తగా ఉండాలని మండల అభివృద్ధి అధికారి రాణమ్మ తెలియజేశారు, అనంతరం మండల కార్యాలయం నందు పౌరుల సమగ్రత ప్రతిజ్ఞ మండల అభివృద్ధి కార్యాలయ మరియు సచివాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు, ప్రతిజ్ఞలో ముఖ్య విషయాలు దేశ ఆర్థిక రాజకీయ సామాజిక పురోగతికి అవినీతి ఒక ప్రధాన అవరోధమని నేను విశ్వసిస్తున్నాను మరియు ప్రభుత్వము పౌరులు ప్రైవేటు రంగము అందరూ అవినీతి నిర్మూలనకు కలిసికట్టుగా కృషి చేయాలని నేను గట్టిగా విశ్వసిస్తున్నాను అని ప్రతిజ్ఞలో విషయాలను తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కార్యాలయం ఏవో శ్రీనివాసులు డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి పంచాయతీ సెక్రటరీలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మట్టిన పాలెం మార్గంలో రేల కాలువ ఉధృతి..

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):



జంగారెడ్డిగూడెం మండలం పట్టిన పాలెం మార్గంలో రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా రేల కాలువ ఉధృతి కారణంగా ఏజెన్సీ ప్రాంతంలోని వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి, జంగారెడ్డిగూడెం నుండి పట్టిన పాలెం వెళ్లే దారిలో తోటపల్లి రేల కాలువ రోడ్డుపై పొంగి ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కనుక కాలువ దాటే ప్రయత్నం చేయవద్దు అని అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# వికలాంగురాలికి 15వేలు పింఛన్ ఇవ్వాలి

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్**

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

బ్రహ్మంగారిమఠం మండలం నరసన్న పల్లె గ్రామంలోని వికలాంగురాలైన ధనలక్ష్మి కి 15000 పింఛన్ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం వారు నరసన్నపల్లె లోని ధనలక్ష్మి కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బ్రహ్మంగారి మఠం మండలం నరసన్నపల్లె గ్రామంలోని ధనలక్ష్మి వికలాంగురాలు కు పూర్తిగా కాళ్ళు, చేతులు పనిచేయక మంచానికే పరిమితమైందన్నారు. సదరం సర్టిఫికెట్ లో కూడా 100% పర్సంటేజ్ వచ్చినా కూడా అధికారులు 15 వేలు పింఛన్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. ధనలక్ష్మి మంచానికే పరిమితమైన కూడా కూటమి ప్రభుత్వం 6వేలు మాత్రమే పింఛన్ ఇవ్వడం దారుణమన్నారు. పింఛన్ పంపిణీలో ఆర్భాటం చేస్తున్న



కూటమి ప్రభుత్వం నిజమైన వికాలాంగురాలుకు న్యాయం చేయడంలో కూటమి ప్రభుత్వం, అధికారులు విఫలం చెందారని వారు అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి ధనలక్ష్మి కుటుంబాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ధనలక్ష్మి కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాన గోవింద్ స్వామి, రెబ్బ నరసింహులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోళ్లు ప్రారంభం






కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):

గూడూరు మండలం పెంచికలపాడు గ్రామంలోని జివింగ్ మిల్స్‌లో ఈరోజు పత్తి కొనుగోలు కార్యక్రమాన్ని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మరియు సీసీఎం అధికారులు ప్రారంభించారు, ఈ సందర్భంగా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ జిల్లాలోని పెంచికలపాడు, ఎమ్మిగనూరు,
ఆదోని మండలాల యం జివింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోళు ల్లప్రారంభమయ్యాయని తెలిపారు. గురువారం నుంచి సీసీఎం అధికారులు పూర్తిస్థాయిలో కొనుగోళ్లు చేపట్టనున్నారని చెప్పారు. రైతులు తమ పత్తిని గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల ద్వారా ఈ-మార్కెట్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకుని మార్కెట్‌కు తేవాలని విజ్ఞప్తి చేశారు. నాణ్యత ప్రమాణాలను అనుసరించి పత్తిని కొనుగోలు చేస్తున్నామని పేర్కొన్నారు.8 శాతం లోపు తేమ ఉన్న పత్తికి క్వింటాకు రూ. 8,110 చెల్లింపు ఉంటుందని తెలిపారు. రైతులు నాణ్యమైన పత్తిని సకాలంలో మార్కెట్‌కు తేవాలని, గ్రేడింగ్ కార్యక్రమంలో సహకరించాలని ఎమ్మెల్యే బొగ్గులో దస్తగిరి సూచించారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు అధికారి దారప్ప .మరియు అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్లలో మురికికాలువ ఇబ్బంది పట్టించుకోని అధికారులు

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల పట్టణంలోని మేజర్ పంచాయతీ పరిధిలో పరిశుభ్రత సమస్యలు ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి.సచివాలయం నంబర్ 3 పక్కన ఉన్న మురికికాలువలో పూడికను తీసి రోడ్డుపై వేసేయడంతో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది.దీంతో స్థానిక ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు.జనసేన పార్టీ మండల అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య ఈ విషయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికే వారం రోజులైనా ఆ పూడికను తొలగించకపోవడం వల్ల రహదారి పూర్తిగా దుర్భరంగా మారిందని ఆయన విమర్శించారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణం దృష్ట్యా మేజర్ పంచాయతీ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాజ్యాంగ దినోత్సవ పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):



సి బెళగల్ మండలంలో 2025 నవంబర్ 26 తేదీ న జరగబోయే భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జరిపిన (ఎలక్షన్ ఎస్సే రైటింగ్ ) లలో కాన్స్టెన్సీ లెవల్ లో సి బెళగల్ మండలం కు సంబంధించి పదవ తరగతి విద్యార్థులైన యస్. అరవింద్, గురుకుల పాఠశాల లోకేశ్వర్ రెడ్డి జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల ల విద్యార్థులు పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరచిన విద్యార్థులకు కోడుమూరులో కోడుమూరు ఎంపీడీవో ఎ సి రాముడు, మండల విద్యాధికారి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఆద్దాం భాష జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి, అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చింతలయ్య, వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి, మరియు ఉపాధ్యాయులు యు. ప్రదీప్ కుమార్, డాక్టర్. సోమేశ్ యాదవ్, దేవయ్య, లైబ్రరీ వెంకటేశ్వర్లు, హర్షం వ్యక్తం చేశారు.

## ప్రమాదంలో గాయపడిన గూడూరు చిన్నసురేష్ ను పరామర్శించిన కోడుమూరు ఎమ్మెల్యే

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):



గూడూరు కి చెందిన చిన్న సురేష్ ప్రయాణ నిమ్మితం పెంచికాలపాడు దగ్గర నిలబడి ఉండగా గుర్తు తెలియని వ్యక్తి బైక్ తో తగిలించాడు.కాగా తీవ్రగాయాలతో గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ నందు చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి ఈరోజు హాస్పటల్ కి వెళ్లి పరామర్శించినారు. అనంతరం ఆయన మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

## మెంధా తుఫాన్ సహాయక చర్యల్లో గంజీవారిపల్లె సర్పంచ్ చెంచు గూడేలలోనే నివాసం

ఎర్రగొండపాలెం, మండల్ రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్):




మెంధా తుఫాన్ భీభత్సంతో చెంచు గూడేలలోని గిరిజనులను అల్లాడి పోతున్నారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ సుబ్బారెడ్డి తన పంచాయితీలోని చెంచుల గూడేలను సందర్శించారు. అత్యవసరమైన మందులను తెప్పించి వారికి అందించి మూడురోజులపాటు వారితో కలిసి అక్కడే బస చేసారు, అదేవిధంగా గంజివారిపల్లెనుంచి కొలుకుల గ్రామానికి వెల్లె రహదారిలోని కొండవాగు ఉప్పొంగడంతో అక్కడికి చేరుకున్నారు. ఇక్కడి ఈవిషయాన్ని మండల పరిధిలోని అధికారులకు సమాచారం అందించారు. అకస్మికంగా వాగు రావాడం తో అప్రమత్తమైన చుట్టుపక్కల పొలాలవారు గ్రామవాసులు ఇళ్ళకు చేరడంతో ప్రమాదం తప్పిదని వారు తెలిపారు. అటవీ పరిధిలో ఉండే ఈ వాగు ఎన్నో ఎళ్ళ తరువాత మొంథా తుఫాను ద్వారా నిండి పొర్లడం మాములు విషయం కాదని సర్పంచ్ ఆనందం వ్యక్తం చేసారు. కాలం కాని కాలంలో కూరిసిన ఈ వానలు తుఫానులు, ఆరుగాలం కష్టపడి అప్పులు చేసి తెచ్చి పెట్టిన పెట్టుబడులు చేతికి వచ్చేపరిస్థితి లేదని ఈమొంథా తుఫాను రైతులను నిండా ముంచాయని పెర్కోన్నారు. మొంథా తుఫానుతో దెబ్బతిన్న పంటలను అధికారులు పరిశీలించి రైతులను ఆదుకోవాలని కోరారు.

